# దశ

నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM

గురువారం 24 07 2025

సంపుటి 1 సంచిక 85

పేజీలు : 03

UDYAM / TS-09-0148996




## చరిత్రలో ఈ రోజు

**1890:** గ్రంథాలయోద్యమ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య జననం (మ.1979).

**1899:** గోదావరి పై ధవళేశ్వరం వద్ద ఆనకట్ట నిర్మించిన సర్ ఆర్థర్ కాటన్ మరణం (జ.1803).

**1932:** రామకృష్ణ మిషన్ ప్రారంభమయ్యింది.

**1945:** గుజరాత్ కు చెందిన ప్రముఖ ఇంజనీరు, పారిశ్రామిక వేత్త అజీమ్ ప్రేమ్‌జీ జననం.

**1953:** భారతీయ చలనచిత్ర నటి శ్రీవిద్య జననం (మ.2006).

**1971:** తెలుగు కవి గుర్రం జాషువా మరణం (జ.1895).

**1976:** తెలంగాణ రాష్ట్ర సమితికి చెందిన నాయకుడు కల్వకుంట్ల తారక రామారావు జననం.(చిత్రంలో)



**2022:** నీరజ్ చోప్రా, ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో 88.13 మీటర్ల త్రోతో రజత పతకాన్ని గెలుచుకున్నాడు.



## భారీగా నృసింహుని హుండీ ఆదాయం

తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి 41 రోజుల హుండీలను బుధవారం లెక్కించారు . 38 గ్రాముల మిశ్రమ బంగారం, రెండు కిలోల 8 00గ్రాముల మిశ్రమ వెండి తో పాటు ₹ 2,45,48,023 (రెండు కోట్ల నలభై ఐదు లక్షల నలభై ఎనిమిది వేల ఇరవై మూడు రూపాయలు) నగదు ఆదాయం హుండీల ద్వారా సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్. వెంకట్రావు ఒక ప్రకటనలో తెలిపారు. విదేశీ కరెన్సీ కూడా సమకూరినట్లు ఆయన వివరించారు. అమెరికా 1036 డాలర్లు, ఆస్ట్రేలియా 5 డాలర్లు, ఇంగ్లాండ్ 45 పౌండ్స్, సౌదీ అరేబియన్ 5 రియల్, సింగపూర్ 10 డాలర్స్ , కతర్ 1/2రియల్, ఒమన్ 500 బైస ,అరబ్ ఎమిరేట్స్ 70 ధీరమ్స్, శ్రీలంక 500., మలేసియా 23, రింగిట్స్, కెనడా 20 డాలర్స్, బెహ్రిన్ హుండీ లెక్కింపులో అనువంశిక ధర్మకర్త బి నరసింహమూర్తి పాల్గొన్నారు.

**దశ, యాదగిరిగుట్ట**



# 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలు

### శాసనసభ ఆమోదించిన బిల్లులకు చట్టబద్ధత కల్పించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి

### 30 రోజుల్లో రిజర్వేషన్లు ఖరారు...90 రోజుల్లో స్థానిక సంస్థలు ఎన్నికలు

### ఢిల్లీలో మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**దశ, ఢిల్లీ**

తెలంగాణలో వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నదని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభ ఆమోదించిన బిల్లులకు చట్టబద్ధత కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయడానికి ఢిల్లీ వచ్చినట్టు వివరించారు. బీసీలకు విద్యా, ఉపాధి రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు, అలాగే స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి తెలంగాణ శాసనసభ పూర్తిస్థాయిలో చర్చించి ఆమోదించిన రెండు బిల్లులను ఆమోదించడంలో కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేస్తోందని అన్నారు. రాష్ట్ర హైకోర్టు 90 రోజుల్లో స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని, 30 రోజుల్లో రిజర్వేషన్లు ఖరారు చేయాలని ఆదేశించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. పలువురు ఎంపీలతో కలిసి సీఎం మీడియా సమావేశంలో మాట్లాడారు.

"ఈ రెండు బిల్లుల ఆమోదానికి కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ ని, రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే గారిని కలిసి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల సర్వే జరిపిన తీరు, రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన శాస్త్రీయ విధానాలను వివరిస్తాం. తర్వాత ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలను కలిసి వివరించి వారి మద్దతు కోరుతాం. తద్వారా సమన్వయంతో కేంద్రంపై ఒత్తిడి తెస్తాం.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి తెలంగాణ శాసనసభలో

..మిగతా 3వ పేజీలో

# హెచ్ సీఏలో ఏం జరుగుతోంది?

### దారి మళ్లుతున్న నిధులు...

### జిల్లాల్లోనూ వాళ్లే సభ్యులు.. వాళ్లే ఆటగాళ్లు..

**దశ, హైదరాబాద్:** కొన్ని రోజులుగా హైదరా బాద్ క్రికెట్ అసోసియేషన్ వ్యవహారం ప్రధానంగా చర్చల్లో నిలుస్తోంది. హెచ్‌సీఏ అవినీతి, అక్రమాలపై ఇప్పటికే సీఐడీ విచారణ చేస్తోంది. ఈ క్రమంలో హెచ్‌సీఏ అక్రమాలు తవ్వుతున్న కొద్దీ ఒక్కొక్క టిగా బయటపడుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా క్రికెట్ అభివృద్ధి లక్ష్యాన్ని నిర్వీర్యం చేస్తూ జిల్లాల్లో, గ్రామీణ క్రికెట్‌పై ఆసక్తి ఉన్న క్రీడాకారుల భవిష్యత్‌ను హెచ్‌సీఏ ఫణంగా పెట్టింది.తద్వారా కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడింది. ఎన్నో ఏళ్లుగా జిల్లాల్లో క్రికెట్ అభివృద్ధి నిర్లక్ష్యానికి గురవుతున్నప్పటికీ హెచ్‌సీఏ అధ్యక్షు డిగా జగన్‌మోహన్‌రావు ఎన్నికైన తర్వా త ఇది మరింత దిగజారిపోయింది.

అధికారిక లెక్కల్లో నిధులు కేటాయిస్తున్నప్పటికీ నిధుల విని యోగం మాత్రం మచ్చుకు కూడా కనిపించడంలేదు.హెచ్‌సీఏ జిల్లాల్లోని క్లబ్‌లకు పేరుకే నిధులను ప్రకటించి చేతు లు దులుపుకుంటోంది. ప్రతిభ ఉన్న క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చేలా చేయాల్సిన హెచ్‌సీఏ తన బాధ్యతను విస్మరించింది. రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి ఉన్న పిల్లల్లో క్రికెట్‌లో నైపుణ్యం పెంపొందించకుండా అవినీతి, అక్రమాలకు కేంద్రంగా నిలిచింది. ప్రతీ సంవత్సరం జిల్లా క్లబ్‌లు నిర్వహించే సమ్మర్ క్యాంపులకు హెచ్‌సీఏ నిధులు కేటాయిస్తుంది. 2024 ఏప్రిల్‌లో నిర్వహించిన సమ్మర్ క్యాంపుల కోసం గానూ ఒక్కో జిల్లా క్లబ్‌కు రూ.15లక్షలు మంజూరు చేసింది. ఆయా జిల్లాల్లోని 28 సెంటర్లలో 30 రోజుల పాటు సమ్మర్ క్యాంపు నిర్వహిస్తారు.వరంగల్ జిల్లాలో 6, మహబూబ్‌నగర్‌లో 4, మెదక్‌లో 3, నిజామాబాద్‌లో 3, కరీంనగర్‌లో 3, ఖమ్మంలో 3, ఆదిలాబాద్‌లో 3, హైదరాబాద్‌లో 5 సెంటర్లలో సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నట్టు ప్రకటించారు.

ఒక్కో లూ క్యాంపులో 80 నుంచి 100 మంది పిల్లలకు శిక్షణ ఇస్తారు. దీనిలో బా ల ల కు





సంబంధించి అండర్ అండర్ అండర్ బాలికలకు సంబంధించి అండర్ అండర్ శిక్షణ నిర్వహిస్తారు. అయితే ప్రణాళికాపరంగా అంతా బాగానే ఉన్నా.. దీన్ని ఆచరించడంలో మాత్రం హెచ్‌సీఏ తీవ్ర నిర్లక్ష్య ధోరణిని అవలంబిస్తోంది. కేవలం పేరుకే జిల్లాల్లో నిర్వహించే సమ్మర్ క్యాంపుల కోసం నిధులు కేటాయిస్తుంది. కానీ ఖర్చు చేసి పిల్లలకు శిక్షణ మాత్రం ఇవ్వదు. సమ్మర్ క్యాంపుల పేరుతో తూతూమంత్రంలా శిక్షణను నిర్వహించి చేతులు దులుపుకుంటోంది. జిల్లాల్లో

..మిగతా 3వ పేజీలో



## ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలి: ఆర్.వి. కర్ణన్

గ్రేటర్ హైదరాబాద్ నగరంలో వర్షపు నీరు నిలుస్తూ తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్న ప్రాంతాలను గుర్తించి వెంటనే క్లియర్ చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన సిబ్బందితో కలిసి సెరిలింగంపల్లి జోన్ లో క్షేత్ర పరిశీలన చేశారు. మెడికవర్ హాస్పిటల్ సమీపంలోని జూబ్లీ ఎన్‌క్లేవ్ కమాన్ వద్ద వరద నీటి డ్రైనేజీని కమిషనర్ పరిశీలించారు. ఆ తర్వాత, శిల్పారామం ఎదురుగా ఉన్న తమ్మిడికుంట లేక్స్ ఔట్‌లెట్ పాయింట్‌ను సందర్శించారు. తదుపరి, హైటెక్ సిటీలోని యశోద హాస్పిటల్ రోడ్డుపై స్మైలైన్ డెంటల్ వద్ద నీటి నిల్వ పాయింట్‌ను పరిశీలించారు.

**దశ, హైదరాబాద్**

## ప్లాటు అమ్మిన వ్యవహారంలో నటుడు రాజీవ్ కనకాలకు నోటీసులు..



- సినీ నిర్మాత విజయ్ చౌదరిపై హయత్‌నగర్‌లో కేసు నమోదు..
- విజయ్ చౌదరికి ప్లాటు విక్రయించిన రాజీవ్ కనకాల...
- సదరు ప్లాటును మరో వ్యక్తికి రూ. 70 లక్షలకు అమ్మిన విజయ్ చౌదరి...
- లేని ప్లాటును ఉన్నట్లు చూపి మోసం చేశారని బాధితుల ఆరోపణ..

**దశ, ఎల్బీనగర్:** ప్రముఖ సినీనటుడు రాజీవ్ కనకాలకు రాచకొండ కమిషనరేట్ పోలీసులు నోటీసులు ఇచ్చారు. హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌పరిధిలోని పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ పసుమాముల రెవెన్యూ పరిధిలోని సర్వేనంబర్ 421లోని వెంచర్‌లో రాజీవ్ కనకాలకు చెందిన ఓ వివాదాస్పద ప్లాటు .. నంబర్-69 ని సినీ ఇండస్ట్రీకి చెందిన సినీ నిర్మాత విజయ్ చౌదరికి విక్రయించి రిజిస్ట్రేషన్ చేశారు. విజయ్‌చౌదరి సదరు ప్లాటును ఎల్బీనగర్ ప్రాంతానికి చెందిన శ్రవణ్‌రెడ్డి అనే వ్యక్తికి రూ. 70 లక్షలకు విక్రయించారు. ఏడాది కిందట శ్రవణ్‌రెడ్డి తన ప్లాటు పొజీషన్ కు వెళ్లగా.. సదరు నంబర్ ప్లాటు లేకుండా మొత్తం ఆనవాళ్లు చెరిపేశారు. విజయ్ చౌదరిని సంప్రదించగా.. ప్లాట్ ఇవ్వబోనని దానిపై వివాదం నడుస్తోందని, ఏదైనా ఉంటే కూర్చొని మాట్లాడుకుందాం అంటూ.. దాటవేత సమాధానం చెప్పారు. ఏడాది కాలంగా.. ఎన్నిసార్లు సంప్రదించినా.. ప్లాటును చూపకపోగా.. సదరు ప్లాటు ఉన్నదని ఒకసారి.. అసలు లేదని ఒకసారి.. మీకు ఇవ్వను అని మరోసారి.. ఇలా కాలయాపన చేస్తూ వస్తున్నాడు. ఇంటికి వెళ్లి నిలదీస్తే.. మీ అంతు చూస్తానంటూ బెదిరింపులకు పాల్పడుతుండడంతో బాధితుడు శ్రవణ్‌రెడ్డి హయత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు విజయ్ చౌదరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా ప్లాటు విక్రయదారు, వెంచర్ భాగస్వామి , దివంగత సినీనటుడు దేవదాస్ కనకాల కుమారుడైన సినీ నటుడు రాజీవ్ కనకాలకు నోటీసులు జారీ చేశారు.

## ఉపరాష్ట్రపతి రేసులో నితీశ్, శశిథరూర్!

**దశ, న్యూఢిల్లీ:** దేశ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆయన రాజీనామాతో దేశంలో అత్యున్నత స్థానం ఖాళీ అయ్యింది. ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి అనూహ్యంగా రాజీనామా చేశారు. మరో రెండేండ్ల పదవీ కాలం ఉన్నప్పటికీ ఆయన కుర్చీని ఖాళీచేశారు. ఆరోగ్య కారణాలను పేర్కొంటూ రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపించారు. దీంతో ఆయన రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించారు. ఈ నేపథ్యంలో తదుపరి ఉపరాష్ట్రపతి ఎవరనే అంశంపై విస్తృతంగా చర్చ జరుగుతున్నది. అధికార పార్టీ పలువురి పేర్లను పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో ఉపరాష్ట్రపతి రేసులో పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. అందులో బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. నిశీత్ కుమార్ కొన్నేళ్లపాటూ బీహార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. అయితే, త్వరలో అక్కడ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. దీంతో ఇక ఆయన్ని సీఎం కుర్చీ నుంచి తప్పించి కొత్త తరానికి అవకాశం ఇవ్వాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. అదే సమయంలో నిశీత్ కూడా ఉపరాష్ట్రపతి పదవి ఆశిస్తున్నట్లు గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. దీంతో ఆయన పేరు తెరపైకి వచ్చింది.ఇక కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ గత కొంతకాలంగా కేంద్రంలోని బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తూ వస్తున్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చర్యలను సమర్థిస్తూ నిత్యం వార్తల్లో నిలుస్తున్నారు. దీంతో సొంత పార్టీ నేతలే ఆయనపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు. అయినా అవేవీ పట్టించుకోకుండా విమర్శలకు దీటుగా బదులిస్తున్నారు. త్వరలో ఆయన హస్తం పార్టీకి గుడ్‌బై చెప్పి కమలం పార్టీతో జతకట్టే అవకాశాలు ఉన్నాయంటూ ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారం వేళ ఉపరాష్ట్రపతి పదవికి ఆయన పేరు తెరపైకి వచ్చింది.వీరితోపాటు జనతాదళ్ (యునైటెడ్) ఎంపీ, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ కూడా ఉపరాష్ట్రపతి రేసులో ఉన్నారు. ఇద్దరు లెఫ్టినెంట్ గవర్నర్లు కూడా రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. జమ్ము కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా లేదంటే ఢిల్లీ ఎల్జీ సక్సేనాలో ఎవరికో ఒకరికి అవకాశం ఇవ్వనున్నట్లు ప్రభుత్వ వర్గాల్లో తీవ్రంగా చర్చనడుతస్తోంది. అయితే, దీనిపై క్లారిటీ రావాలంటే కొన్ని రోజులు ఆగాల్సిందే.

## పౌష్టికాహారాన్ని అందించాలి: కలెక్టర్ నారాయణ రెడ్డి

**దశ, రంగారెడ్డి :** విద్యార్థులకునాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి విద్యాశాఖ అధికారి, సంక్షేమ శాఖ అధికారులతో విద్యార్థులకు భోజనం వసతి గృహాలలో త్రాగునీరు విద్యుత్ సరఫరా ఆరోగ్య సంరక్షణ తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు వచ్చినట్లయితే పరిష్కారానికి చర్యలు చేపడతామని కలెక్టర్ అన్నారు.

వసతి గృహాల్లో విద్యార్థులకు అందించే ఆహార విషయంలో పరిశుభ్రతను పాటిస్తూ ఆహారం తయారు చేసి అందించాలని సూచించారు. బియ్యం, కూరగాయలు, నిత్యవసర సరుకులు నిల్వచేసే ప్రాంతము పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ అన్నారు. వసతి గృహాలలో మార్చిన డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారాన్ని అందిస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం తయారు చేయడానికి కట్టెలు వాడకానికి బదులుగా గ్యాస్ కనెక్షన్ త్వరలోనే ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాల పరిసరాలను, ఆహారం తయారు చేసే పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలి అన్నారు. నిత్యవసర సరుకులు, ఆహార తయారీని పరిశీలించుటకు ఒక ఉపాధ్యాయుని నియమించి పర్యవేక్షణ జరిపించాలన్నారు. రెసిడెన్షియల్ స్కూల్స్, వసతి గృహాలలో తాగునీటి డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని సంబంధిత ఎంఈవోలు, సంక్షేమ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా అందుకు కలెక్టర్ స్పందిస్తూ సమస్యల పరిష్కరిష్కారానికి చర్యలు చేపడతామని వారికి తెలిపారు. ఈ సమావేశంలో బిసి, గిరిజన, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు నవీన్ కుమార్ రెడ్డి కేషురాం, రామేశ్వరీ దేవి, విద్యాశాఖ అధికారి సుసింధర్ రావు, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంక్యా నాయక్, పిడి డిఆర్డిఏ శ్రీలత, సివిల్ సప్లై అధికారులు పారిజాత, గోపికృష్ణ సంబంధిత ఎంఈవోలు ఆర్సీలు తదితరులు పాల్గొన్నారు.





## పారిశుద్ధ్య సిబ్బందికి పీపీఈ కిట్ల పంపిణీ

**దశ, ఎల్బీనగర్ :** జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులకు పీపీఈ కిట్ల పంపిణీ చేశారు. గడ్డి అన్నారం డివిజన్ లోని వీవీ నగర్ బస్టాప్ లో బుధవారం జరిగిన కార్యక్రమంలో కార్మికులకు పీపీఈ కిట్లను సరూర్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుజాత, కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పారిశుద్ధ్య సిబ్బంది నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తున్న పరిస్థితుల్లో, వారి ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత మనదే అన్నారు. పీపీఈ కిట్లు అందించడం ద్వారా వారి భద్రతను సమర్థంగా కాపాడగలగుతామని, ప్రజలు కూడా పరిశుభ్రత కోసం తమ వంతు బాధ్యతన నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో శానిటేషన్ డీఈ చందన, సూపర్ వైజర్ బుచ్చయ్య, ఎస్ఎఫ్ఏలు పాండు, యాకయ్య, సాయి, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ఖ్యాతి పెరిగేలా
# ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ అభివృద్ధి

❖ సమీక్ష సమావేశంలో
మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** తెలంగాణ ఖ్యాతి పెరిగేలా ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీని అభివృద్ధి చేస్తామని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ నవభారత్ ప్రాంతంలో ఉన్న ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీని బుధవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించిన అనంతరం జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ద్వారా కొత్త కొత్త కోర్సులు అందుబాటులోకి వస్తాయన్నారు. దీని ద్వారా తెలంగాణ ప్రాంతంతో పాటు ఇతర ప్రాంతాల విద్యార్థులు విద్యను అభ్యసించే అవకాశం ఉందన్నారు. ఇంజనీరింగ్ కాలేజ్ ఆఫ్ యూనివర్సిటీ గా ఉన్న దీనిని ఎర్త్ సైన్సెస్ గా అప్గ్రేడ్ చేయడం జరిగిందన్నారు. దీని వెనుక రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి ఎంతో ఉందన్నారు. యూనివర్సిటీలో మౌలిక వసతుల కల్పన కోసం భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రణాళిక రూపొందించడం జరుగుతుందన్నారు. ప్రపంచంలోనే మొట్ట మొదటి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ కొత్తగూడెంలో ఏర్పాటు చేసుకోవడం ఎంతో శుభసూచకం అన్నారు. సింగరేణి పుట్టినిల్లుగా కొత్తగూడెంలో ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీని స్థాపిస్తున్నామని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నాడు ప్రధానిగా ఉన్న మన్మోహన్ సింగ్ పేరుతో ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా నామకరణ చేయడం ఎంతో గర్వకారణం అన్నారు. ఈ ఏడాది ఆగస్ట్ లో సీఎం రేవంత్ రెడ్డి చేతులు మీదుగా యూనివర్సిటీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రానా కాకతీయ యూనివర్సిటీ వీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడు ఉప ఎన్నికల్లో నైతిక విజయం నాదే

**దశ, నల్గొండ:** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాట్ కామెంట్స్ చేసారు. ఎల్బీ నగర్ నుంచి పోటీ చేస్తే మంత్రి పదవి ఇస్తానని హామీ ఇచ్చారు. నల్లగొండ నుంచి ఉత్తమ్, కోమటిరెడ్డి లు ఉన్నారు కాబట్టి.. ఎల్బీనగర్ నుండి పోటీ చేయమని చెప్పారు. మంత్రి పదవి కాదు.. మునుగోడు ప్రజలు ముఖ్యమని బరిలోకి దిగానని అన్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అతిరథ మహారథులు ఓడిపోయారు.. నన్ను మునుగోడు ప్రజలను ఆశీర్వదించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో నైతిక విజయం నాదే. ఉప ఎన్నికల్లో నన్ను ఓడించింది బీఆర్ఎస్ కాదు..కమ్యూనిస్టులు. ఆనాడు కమ్యూనిస్టులు బీఆర్ఎస్ కు మద్దతు తెలపడం వల్లే ఓడిపోయా.. లేదంటే గెలిచేవాడిని. ఉప.ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీ చేయడం వల్లే.. నాకు కమ్యూనిస్టులు వ్యతిరేకంగా పనిచేశారని అన్నారు.

## 309 మంది అసోసియేట్ ప్రొఫెసర్లకు ప్రొఫెసర్లుగా పదోన్నతులు

**దశ, హైదరాబాద్:** రాష్ట్రంలోని వైద్య కళాశాలల్లో 33 స్పెషాలిటీ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న 309 మంది అసోసియేట్ ప్రొఫెసర్లకు ప్రొఫెసర్లుగా పదోన్నతులు లభించాయి. ఈ మేరకు ప్రభుత్వం జీఓలు జారీ చేసింది. ఈ క్రమంలో త్వరలోనే అసిస్టెంట్ ప్రొఫెసర్లకు, అసోసియేట్ ప్రొఫెసర్లుగా పదోన్నతులు లభించనున్నాయి. సర్కార్ ఇటీవలే 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చిన విషయం తెలిసిందే. దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతుంది. మరో 714 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. మెడికల్ కాలేజీల అభివృద్ధి, ఫ్యాకల్టీ కొరతను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను నేషనల్ మెడికల్ కమిషన్ ఇటీవల ప్రశంసించింది. ఒక్క సీటుకు కూడా కోత పెట్టకుండా, ఒక్క రూపాయి జరిమానా విధించకుండా అన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు అనుమతులు కొనసాగిస్తున్నట్టు ఎన్ఎంసీ వెల్లడించింది.

## రాంకీ కంపెనీలో అగ్ని ప్రమాదం

**దశ, మేడ్చల్:** దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధి,తండా 2 లో ఉన్న రాంకీ కంపెనీలో బుధవారం ఉదయం అగ్నిప్రమాదం సంభవించింది. చెత్తను డంప్ చేస్తున్న సమయంలో కంపెనీలోని కెమికల్ వేస్టేజ్ రియాక్ట్ అవ్వడం తో మంటలు చెలరేగాయి. దీంతో కంపెనీ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపుచేశారు. చెత్తకు నిప్పు అంటుకోవడంతో దట్టమైన పొగలు వ్యాపించాయి. ఈ ఘటన లో ఎవరికీ ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు .

## అదుపు తప్పిన కారు..ప్రయాణికులు సురక్షితం

**దశ, హైదరాబాద్:** సెక్రటేరియట్ నుండి ఖైరతాబాద్ వెళ్తున్న కారు ఎన్టీఆర్ మర్గ్ వద్ద అదుపుతప్పి డివైడర్ ను ఢీకొంది. కారు వెనుక టైర్ లో గాలి తక్కువ ఉండటంతో ప్రమాదం జరిగింది. డివైడర్ పైకెక్కి , పక్కనే ఉన్న ఓ పోల్ ను ఢీకొట్టడంతో పోల్ విరిగిపడింది. పక్కనే ఉన్న భారీ వృక్షాన్ని ఢీకొని కారు నిలిచిపోయింది. ప్రమాదంలో ఎయిర్ బెలూన్స్ ఓపెన్ కావడంతో , కారులో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. సైఫాబాద్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకున్నారు.

## మిర్యాలగూడలో ప్రత్యేక ప్రజావాణి

**దశ, మిర్యాలగూడ:** మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జిల్లా కలెక్టరేట్ గ్రీవెన్స్ తరహాలో పల్లె ప్రజలకు అందుబాటులో ప్రతి బుధవారం కీలకమైన శాఖలకు చెందిన ఉన్నత అధికారుల పర్యవేక్షణలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు.15 రోజులలో సమస్యలకు పరిష్కార మార్గాన్ని చూపుతామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దూర ప్రాంతంలో ఉన్న జిల్లా కేంద్రానికి వేయ ప్రయాసలకు కోర్చి సమస్యల పరిష్కారం కోసం ప్రదక్షణ చేయకుండా అందుబాటులోనే నియోజకవర్గ కేంద్రంలో ప్రజావాణి ఏర్పాటు చేయడంతో ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.అధికారులకు కూడా బాధ్యతాయుతంగా పనిచేస్తూ జవాబుదారితనం పెరుగుతుందన్నారు. నియోజకవర్గ ప్రజల మేలు కోసం చేపడుతున్న వినూత్న కార్యక్రమాన్ని పార్టీలకు అతీతంగా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## 24 న శ్రీ మాందేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన

**దశ, యాదగిరిగుట్ట:** జీవుడు ముఖ్యంగా మానవుడు తన దైనందిన జీవితంలో చేసే కర్మ ఫలాలను బట్టి శ్రీ శనీశ్వరుడు అనుగ్రహిస్తాడు...పుణ్యాలు చేస్తూ.. సేవమార్గంలో పయనిస్తూ ..దానాలు చేస్తూ.. సత్యమార్గంలో అహింసాయుతంగా ముందుకు సాగిపోయే వారికి ఆ శనీశ్వరుడు అనుగ్రహిస్తాడని ...సకల శుభాలు కలిగిస్తాడని అంటారు. అందుకే శనీశ్వరుని పూజలు చేయడం చూస్తున్నాము. ఆ శని దేవుని కుమారుడైన శ్రీ మాందేశ్వర స్వామి ని పూజిస్తే సకల దోషాలు పోతాయని, కోరిన కోర్కెలు నెరవేరుతాయని, జీవితం సకల సౌభాగ్యాలతో తులతూగుతుందని పెద్దలు చెబుతున్నారు.

పుణ్యక్షేత్ర పట్టణమైన యాదగిరిగుట్టకు అతి సమీపంలో, మల్లాపురం మార్గంలో, సైదాపురం గ్రామ పరిధిలోని శ్రీ బోదా నందగిరి స్వామి ఆశ్రమం ఒక గొప్ప ఆధ్యాత్మిక సేవా కేంద్రంగా రూపు దాల్చింది. ఒకవైపు గో సేవ.. మరోవైపు వృద్ధాశ్రమం.. అలాగే శ్రీశ్రీ శ్రీ కాలభైరవ శక్తి పీఠం ఆలయం ఇందులోనే ఉన్నాయి. తాజాగా శనీశ్వరుని కుమారుడైన శ్రీ మాందేశ్వర స్వామి విగ్రహ స్థాపనకు ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ బోధానందగిరి స్వామి ఈ బృహత్తర కార్యక్రమానికి ఉపక్రమించారు. గత శుక్రవారం శ్రీ మందేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ నిర్వహించారు . ఈనెల 24వ తేదీ గురువారం అమావాస్య రోజున ఉదయం 9 గంటలనుంచి 9.40 గంటల మధ్య శ్రీ మాందేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన గుళిక కాలంలో జరుపుతున్నారు. సాంప్రదాయబద్ధంగా.. శాస్త్రోక్తంగా ...మంగళ వాయిద్యాలు మ్రోగుతుండగా...సంబంధిత మంత్రాలాపన మధ్య జరిగే అత్యంత శుభదాయకమైన ఈ లింగరూప విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఆశ్రమ అభిమానులు ,భక్తులు హాజరుకావాలని ఆశ్రమ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.



ఐటీ మరియు పారిశ్రామిక రంగంలో రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలిపిన మాజీ ఐటీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం జన్మదినం సందర్భంగా బుధవారం నందినగర్ లోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుష్ప గుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు దండెం రాంరెడ్డి తదితరులు.
-(దశ, పెద్ద అంబర్పేట్ )

## విద్యాసంస్థల బంద్ విజయవంతం

❖ వామపక్ష విద్యార్థి సంఘాలు
పి.డి.ఎస్.యు, ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్




**దశ, సూర్యాపేట :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు, జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు గడ్డం నాగరాజు పివైఎల్ నాయకులు బండి రవి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు కార్పోరేట్ విద్యాసంస్థలలో ఫీజులు నియంత్రణ చట్టం తీసుకురావాలని ఖాళీగా ఉన్న టీచర్ ఎంఈఓ డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్లు విడుదల చేయాలని అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని పెండింగ్ లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను విడుదల చేయాలని ఎయిడెడ్ పాఠశాలలకు నిధులను కేటాయించాలని విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్ లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని నూతన జాతీయ విద్యా విధానం 2020 ను తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని అద్దె భవనాలలో కొనసాగుతున్న వసతి గృహాలను సొంత భవనాలు నిర్మించి సౌకర్యాలు కల్పించాలని విద్యాశాఖకు మంత్రిని కేటాయించాలని విద్యా కమిషన్ సిఫారసు చేసిన సూచనలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ బందు నిర్వహించడం జరిగిందని ఇప్పటికైనా ప్రభుత్వం పై సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు లేకుంటే భవిష్యత్తులో ప్రత్యక్షమైన ఆందోళనలకు పిలుపునిస్తామని ఎమ్మెల్యే ఎంపీ మినిస్టర్ ఇండ్ల ముట్టడిలకు పిలుపునిస్తామని తెలిపారు. ఈ బందులో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా విప్లవ ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ నాయకులు లెనిన్, మాధవ్, శ్రావణ్ శివ, జస్వంత్ వినయ్ సంతోష్, శివతేజ తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నివారణకు క్షేత్ర స్థాయిలో నిఘా ఉంచాలి

❖ *అత్యవసర సమయాల్లో ప్రజలు డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు సేవలు పొందాలి: ఎస్పీ నరసింహ*

**దశ, సూర్యాపేట :** సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ జిల్లా పోలీసు అధికారులతో బుధవారం నెలవారీ పోలీసు అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలీసు అధికారులు నేరాల నివారణలో సమిష్టిగా పని చేయాలని, క్షేత్ర స్థాయిలో నిఘా ఉంచాలని ఆదేశించారు. సమీక్ష లో భాగంగా నేరాల నమోదు, పెండింగ్ కేసులు, కోర్టు మానిటరింగ్, శిక్షలు అమలు, డయల్ 100 కాల్స్, సిటిజన్ ఫీడ్ బ్యాక్ క్యూ ఆర్ కోడ్ పని తీరు, ఫిర్యాదుల పై స్పందన, వాహనాల తనిఖీ, అనుమానిత వ్యక్తుల కదలికలు, రౌడి షీటర్స్ పై నిఘా, రోడ్డు ప్రమాదాల నిర్మూలన, సైబర్ మోసాల్లో నగదు రిఫండ్, దొంగతనాల కేసుల్లో కేసుల డిటెక్షన్ మొదలగు అంశాలను సమీక్షించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ విజువల్ పోలీసింగ్ నిర్వహించాలని, పెట్రోలింగ్, బీట్స్ సమర్థవంతంగా నిర్వహించి ప్రజలకు భరోసా కల్పించాలని ఆదేశించారు. దుకాణ సముదాయల్లో, కాలనీలలో, గ్రామాల్లో, రహదారుల వెంట సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం ప్రజల్లో అవగాహన కల్పించాలని, దీనిపై ఎక్కువగా దృష్టి సారించాలని అన్నారు. సైబర్ మోసాలపై, మహిళా భద్రతపై అవగాహన కల్పించాలి అన్నారు. వర్షసూచన ఉన్నప్పుడు అప్రమత్తంగా పని చేయాలి, వరదలు, నీటి ప్రవాహం అవకాశం ఉన్న ప్రాంతాల్లో జాగ్రత్తలు తీసుకోవాలి, ఎరువుల అమ్మకాల విషయంలో అప్రమత్తంగా ఉండాలి. ప్రజలతో కలిసి మెలిసి ఉండాలి, ప్రభుత్వ హాస్టల్ లాంటివి విజిట్ చేయాలి అని ఆదేశించారు.

### సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్ కు మెరిటోరియస్ సర్వీస్ రివార్డ్ అందించి అభినందనలు తెలిపిన ఎస్పీ


గంజాయి స్వాధీనం, నకిలీ విత్తనాల స్వాధీనం కేసుల్లో బాగా పని చేసినందుకు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్ ను ఈరోజు సమీక్షా సమావేశం నందు సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ అభినందించారు. ఈ మేరకు ఐజి కార్యాలయం నుండి వచ్చిన మెరిటోరియస్ సర్వీస్ రివార్డును సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్ కు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట డీస్పీ ప్రసన్నకుమార్, డి సి అర్ బి ఇన్స్పెక్టర్ హరిబాబు, సి సి ఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, రంజిత్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు చరమంద రాజు, రజిత, శివ శంకర్, నాగేశ్వరరావు, రామకృష్ణా రెడ్డి, నరసింహారావు , సిబ్బంది ఉన్నారు.

## దంత వైద్య శిబిరాన్ని సందర్శించిన డైరెక్టర్



**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** పాల్వంచ నవ లిమిటెడ్ రోహిణి ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత దంత వైద్య శిబిరాన్ని బుధవారం హైదరాబాద్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ డాక్టర్ నవీన్ ఈ నికోలస్ సందర్శించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు ఈ ఉచిత శిబిరంలో జరుగుతున్న వైద్య పరీక్షలను గురించి వివరించారు. ఆ తరువాత విద్యార్థులకు డైరెక్టర్ దంత వైద్య కిట్లను అందజేశారు. అనంతరం డైరెక్టర్ డాక్టర్ నవీన్ ఈ నికోలస్ మాట్లాడుతూ నవ లిమిటెడ్ చేస్తున్న సేవలను కొనియాడారు. విద్యార్థులు దంతాల ఆరోగ్య విషయంలో శ్రద్ధచూపాలన్నారు. ఈ కార్యక్రమంలో నవ లిమిటెడ్ రోహిణి ఫౌండేషన్ సంస్థల సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ లో బస్సుకు నిప్పుపెట్టిన గుర్తు తెలియని దుండగులు



**దశ, మిర్యాలగూడ :** నల్గొండ జిల్లాలో ఆర్టీసీ బస్సు దగ్ధమైన ఘటన కలకలం రేపింది. మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామంలో ఆర్టీసీ బస్సుకు నిప్పుపెట్టారు గుర్తు తెలియని దుండగులు. జులై 22 అర్ధరాత్రి దాటిన తరువాత ఆర్టీసీ బస్సుకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. కాలిపోయిన బస్సు మిర్యాలగూడ డిపోకు చెందిన TS05Z0047 నంబర్గా గుర్తించారు. రోజువారీగా తడకమళ్ల గ్రామంలోని ప్రధాన బస్టాప్ కూడలిలో నైట్హాల్ట్ కోసం పార్క్ చేసి ఉంచారు. ఈ క్రమంలోనే గుర్తుతెలియని ఆకతాయిలు బస్సు వెనుక భాగంలో నిప్పు అంటించడంతో మంటలు చెలరేగాయి. స్థానికుల ఆరోపణల ప్రకారం, ఈ ఘటనకు తాగుబోతులు లేదా గంజాయి బ్యాచ్ పనిగా అనుమానిస్తున్నారు.స్థానికుల సమాచారం మేరకు మిర్యాలగూడ రూరల్ సీఐ పీఎన్డీ ప్రసాద్, ఎస్ఐ లక్ష్మయ్య సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మరో వైపు ఆర్టీసీ అధికారులు సైతం గ్రామానికి చేరుకొని బస్సును పరిశీలించారు. బస్సును తగులబెట్టేందుకు ప్రయత్నించిన వారి ఆచూకీ కోసం పోలీసులు ఆరా తీస్తున్నారు.. ఆర్టీసీ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. సమీపంలోని సీసీ కెమెరాలను కూడా పరిశీలిస్తున్నారు.

దశ
నిజం.. నిర్భయంగా..
03
గురువారం
24-7-2025
WWW.
DASHANEWS
.COM

# కాంగ్రెస్ దూత ఫోన్ ట్యాపింగ్..! గాంధీ భవన్‌లో గుసగుసలు..!

**దశ, హైద్రాబాద్ :** రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ హద్దులు దాటిపోతున్నదన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏకంగా కాంగ్రెస్ దూత ఫోన్ ట్యాపింగ్..! గాంధీ భవన్‌లో గుసగుసలు..వినిపిస్తున్నాయి. దీనితో కాంగ్రెస్ శ్రేణుల్లో బయాలు..ఆందోళనలతో సర్వత్రా చర్చ జరుగుతుంది. అరడజను మంది మంత్రులు, పదుల సంఖ్యలో ఎమ్మెల్యేలు నిఘా నీడలో ఉన్నారా? ఏకంగా పార్టీ దూత ఫోన్ ట్యాప్ అయ్యిందా? ఢిల్లీ పెద్దలతో మాట్లాడిన విషయాలను చాటుగా విన్నారా? ప్రస్తుతం రాష్ట్ర కాంగ్రెస్‌లో తీవ్రంగా జరుగుతున్న చర్చ ఇది. హద్దులు దాటిపోయిందా? అరడజను మంది మంత్రులు, పదుల సంఖ్యలో ఎమ్మెల్యేలు నిఘా నీడలో ఉన్నారా? ఢిల్లీ పెద్దలతో మాట్లాడిన విషయాలను చాటుగా విన్నారా? ప్రస్తుతం రాష్ట్ర కాంగ్రెస్‌లో తీవ్రంగా జరుగుతున్న చర్చ ఇది. ముఖ్యనేత ఆదేశాల మేరకు జరుగుతున్న ఈ విచ్చలవిడి ఫోన్‌ట్యాపింగ్‌తో అధిష్ఠానం కూడా ఆందోళనలో ఉన్నట్టు గాంధీభవన్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి. దీంతో ఎవరి ఫోన్లు ఎత్తాలన్నా నేతలంతా భయపడుతున్నారట, చివరికి కుటుంబ సభ్యులతోనూ రహస్యంగా మాట్లాడుకుంటున్నారని వినికిడి. మొత్తంగా ఫోన్‌ట్యాపింగ్ అంశం కాంగ్రెస్ పార్టీలో కలకలం సృష్టిస్తున్నట్టు సమాచారం.



## వినోభానగర్లో వరద బాధితులను ఆదుకోవాలి

### సంక్షేమ సంఘం నాయకులు



**దశ నాచారం:** ఇటీవల కురిసిన వర్షాలకు తార్నాక మున్సిఫల్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లోని ఇండ్లకు వరద నీరు వచ్చి చేరింది. ప్రధానంగా వినోబోనగర్లోలోని పోచమ్మ గల్లీలోని పలు ఇండ్లలోకి వరద నీరు వచ్చి చేరుతుంది. లాలాపేట ఇందిరానగర్లోని కొన్ని ఇండ్లలోకి వరద ప్రవాహంతో ఇంట్లో బురద పేరుకుపోయింది. దీంతో ఇంట్లోని వస్తువులన్ని తడిసి పాడైనట్లు బాదితులు పేర్కొంటున్నారు. ఈ విషయమై వినోభోనగర్ సంక్షేమ సంఘం నాయకులు బొట్ల నరేష్, జీఎం రమేష్లు మారెడుపల్లి తహసీల్దార్కు ఫిర్యాదు చేసినా ఇంతరకు స్పందించలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి వరద బాధితులను ఆదుకోవాలనీ విజ్ఞప్తి చేస్తున్నారు.

## బకనచర్లతో తెలంగాణకు అన్యాయం: బిఆర్ఎస్వి




**దశ నాచారం:** ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టాన్ని తుంగలో తొక్కుతూ బకనచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నాడని బిఆర్ఎస్వి మండిపడ్డారు. బకనచర్ల ప్రాజెక్టు నిర్మాణం తెలంగాణకు జరుగుతున్న అన్యాయం పై బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో ఐక్య విద్యార్థి సంఘాలతో బుధవారం ఓయూ ఆర్ట్స్ కళాశాలలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీడి అనిల్ మాట్లాడుతూ ఈ అక్రమ ప్రాజెక్టును అడ్డుకోవాల్సిన బీజేపీ పూర్తిగా వారికే సహకారం అందిస్తున్నదని ఆరోపించారు. ప్రాజెక్టుకు కావాల్సిన నిధులు సమకూరుస్తున్నదని తెలిపారు. తెలంగాణ నీటి హక్కులు కాపాడాల్సిన ముఖ్యమంత్రి రేవంత్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రంలోని బీజేపీకి లొంగిపోయి లోపాయకారిగా సహకరిస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మ రమేష్, జార్జి రెడ్డి ఐ డి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి సుమంత్ , స్పోర్ట్స్ స్టూడెంట్స్ పెడరేషన్ ప్రెసిడెంట్ శాగంటి రాజేష్, నిరుద్యోగ జేఏసీ నాయకులూ కాశి, బిసి విద్యార్థి సంఘ నాయకులు చారి, తదితర ఓయూ విద్యార్థి సంఘాల నేతలు పాల్గొన్నారు.

## కంప్యూటర్ ఆపరేటర్లకు వెంటనే వేతనాలు ఇవ్వాలి

**దశ, సూర్యాపేట :** సూర్యాపేట జిల్లా కేంద్రం స్థానిక మండల ఆఫీస్ నందు పనిచేస్తున్న ఈపంచాయతీ & ఆర్బిఎస్ఏ కంప్యూటర్ ఆపరేటర్లకు పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే మంజూరు చేయాలని బుధవారం ఎంపీడీఓ, ఎంపీవో లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని (32) జిల్లాలలోని (1579) మంది ఈపంచాయతీ & ఆర్ఎస్ఏ కంప్యూటర్ ఆపరేటర్లుగా మండల స్థాయిలో విధులు నిర్వహిస్తున్నామన్నారు. గతంలో పొందిన మా వేతనం రూ.22750/ కి బదులుగా రూ.19500/ ఖాతాలలో జమ అవుతున్నాయన్నారు . ఇలా వేతనాలు తగ్గించి ఇవ్వడం వలన ఆర్థికముగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పెండింగ్ లో ఉన్న ఏప్రిల్25, మే 25, జూన్2025 వరకు గల మూడు నెలల వేతనాలు చెల్లించాలని కోరారు.

# సిటీలో 190 చార్జింగ్ స్టేషన్లు!




**దశ, హైదరాబాద్:** ఎలక్ట్రిక్ వాహనాల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. పెరుగుతున్న పెట్రోల్ బాదుడు నుంచి ఉపశమనం పొందేందుకు నిర్వహణ ఖర్చు తగ్గించుకునేందుకు చాలా మంది ఈవీలను కొంటున్నారు. దీని వల్ల కాలుష్యం కూడా తగ్గుతోంది. వీటికి కొందరు ఇంటి వద్దే ఛార్జింగ్ పెట్టుకుంటున్నారు. మరికొందరు ఛార్జింగ్ స్టేషన్‌లను ఆ శ్ర యి స్తు న్నా రు . అలాంటి వారి కోసం 24 గంటల పాటు తెరిచి ఉంచే ఛార్జింగ్ స్టేషన్‌ల వివరాలు ఇక్కడ చూడవచ్చు. హైదరాబాద్ వ్యాప్తంగా దాదాపు 190 వరకు ఛార్జింగ్ స్టేషన్‌లు ఉన్నాయి వాటిలో అన్నీ24 గంటలపాటు తెరిచిఉంచడం లేదు. చాలా ఛార్జింగ్ స్టేషన్‌లను రాత్రి పది గంటల తర్వాత క్లోజ్ చేస్తున్నారు. కొన్నింటిని మాత్రమే 24X7 ఓపెన్ చేసి ఉంచుతున్నారు. వాటి వివరాలను ఇక్కడ మీకు ఇస్తున్నాం. ఇక్కడ కేవలం ఛార్జింగ్ స్టేషన్‌ల



OCL సాయి లీలా యాస్,
కుందన్‌పల్లి ఛార్జింగ్ స్టేషన్
Syనెం. 301, కుందన్‌పల్లి, రామగుండం
9246419559

**COC జోనల్ ఆఫీస్ కార్పొరేషన్
ఛార్జింగ్ స్టేషన్, జోనల్ ఆఫీస్
కార్పొరేషన్ కాలనీకి ఎదురుగా
9445477683**

జూల్ పాయింట్ హైటెక్ ఛార్జింగ్ స్టేషన్
రైల్వే స్టేషన్, ఇజ్జత్‌నగర్

**లింగాల బాబయ్య ఛార్జింగ్ స్టేషన్
గౌడ్ టవర్, డి.నెం. 11899, నరసింహపురి
కాలనీ, కొత్తపేట**

ఫోర్టమ్ హస్తినాపురం ఛార్జింగ్ స్టేషన్
పద్మావతి నగర్, లక్ష్మీ నరసింహ పురం
కాలనీ, హస్తినాపురం 9650992422

**టాటా పవర్
రంగా ఏజెన్సీస్, ఛార్జింగ్ స్టేషన్
సై నెం. 784/1B, కావలి
ఫోర్టమ్ కృష్ణ నగర్ ఛార్జింగ్ స్టేషన్
A91, కృష్ణ నగర్ మెయిన్ రోడ్, లక్ష్మీ
నరసింహ నగర్, కృష్ణ నగర్, యూసుఫ్‌గూడ
9650992422**

REIL అత్తాపూర్ ఛార్జింగ్ స్టేషన్
అత్తాపూర్, అత్తాపూర్, రంగారెడ్డి
ఛార్జర్ ఫే బైక్స్ HYD ఛార్జింగ్ స్టేషన్
జయ పూరి కాలనీ, నాగోల్, అజయ్ నగర్,
నాగోల్ 7829330410 16 Amp

**మియాపూర్ కల్వరి చర్చి ఛార్జింగ్ స్టేషన్
IDPL ఎంప్లాయీస్ కాలనీ, హఫీజ్‌పేట్
స్టాటిక్ LB స్టేడియం EV ఛార్జింగ్ స్టేషన్
111821, న్యూ బోయిగూడ రోడ్,
సీతారాంబాగ్, షరం బాగ్, మల్లేపల్లి,
అసెంబ్లీ ఎదురుగా 8070743743**

భారత్ AC001, భారత్ DC001
ఫీవర్ హాస్పిటల్ సబ్‌స్టేషన్
EV ఛార్జింగ్ స్టేషన్
ఫీవర్ హాస్పిటల్ 132 Kv సబ్‌స్టేషన్,
నల్లకుంట మెయిన్ రోడ్, AP
హౌసింగ్ బోర్డు, రత్న నగర్, కాచిగూడ
8070743743

**మదర్ థెరిసా విగ్రహం ఛార్జింగ్ స్టేషన్
సికింద్రాబాద్‌లోని కీస్ హై స్కూల్ దగ్గర,
రెజిమెంటల్ బజార్, శివాజీ నగర్
8070743743**

ఎసామియా బజార్ ఛార్జింగ్ స్టేషన్
చాదర్‌ఘాట్ వంతెన దగ్గర,
8070743743

**అంబర్‌పేట్ పోలీస్ లైన్ ఛార్జింగ్ స్టేషన్
మూసారంబాగ్ రోడ్, పోలీస్ క్వార్టర్స్,
గంగా నగర్, అంబర్‌పేట్
8070743743**

## ఈటలకు కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పాలి :ఈటల జనసేన



**దశ హుజూరాబాద్:** హుజూరాబాద్ నియోజకవర్గంలో 25 సంవత్సరాలుగా ప్రజల ఆదరాభిమానాలతో అగ్రనేతగా కొనసాగుతున్న ఈటల రాజేందర్‌పై టీఆర్ఎస్ నాయకుడు కౌశిక్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, వాటికి ఆయన తక్షణమే క్షమాపణ చెప్పాలని ఈటల జనసేన నాయకులు రాజ్ కుమార్, శ్రీరామ్ రెడ్డి, రేవంత్ డిమాండ్ చేశారు. తాజాగా ఈటల రాజేందర్‌ను సుమారు 500 మంది కార్యకర్త స్వచ్ఛందంగా కలవగా, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజూరాబాద్‌లో బీజేపీ జెండా ఎగురవేస్తామని ఈటల ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, నిన్న కౌశిక్ రెడ్డి నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఈటల రాజేందర్‌పై చేసిన వ్యాఖ్యలు అసంబద్ధమైనవి, ఒక ప్రజాస్వామ్యంలో ఇలాంటి ప్రకటనలు తగవని జనసేన నాయకులు పేర్కొన్నారు. ఈటల జనసేన నాయకులు మాట్లాడుతూ, "ఈటల 25,000 ఎక్కడ, ఎవరికి ఇచ్చారో కౌశిక్ రెడ్డి నిరూపించాలి. లేకపోతే, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి" అని సవాల్ విసిరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించేందుకు ఈటల రాజేందర్ హామీ ఇచ్చినందున, నియోజకవర్గ ప్రజలు కూడా అదే దిశగా తీర్పు ఇవ్వబోతున్నారని వారు ధీమా వ్యక్తం చేశారు. "ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి, 'చస్తా' అంటూ బెదిరింపులతో గెలిచిన కౌశిక్ రెడ్డికి ఈటల రాజేందర్‌పై మాట్లాడే నైతిక హక్కు లేదు" అని వారు తీవ్రంగా మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఈటల జనసేన నాయకులు తిరుపతి, రమేష్, కుమార్, శివకుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప రాష్ట్రపతిగా దక్షిణ భారతదేశ నుంచి ఎస్సీలకు అవకాశం కల్పించాలి

### ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ డిమాండ్.




**దశ నాచారం:** జగదీప్ ధనకడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉప రాష్ట్రపతి పదవి దక్షిణ భారతదేశం నుండి ఎస్సీలకు ఇవ్వాలని దక్షిణాది జేఏసీ చైర్మన్ గాలి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. తన కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మధ్య భారతదేశం నుండి బీసీ ప్రధానమంత్రిగా అవకాశం ఇచ్చారని ఉత్తరాది నుండి రాష్ట్రపతిగా ఆదివాసీ మహిళలకు అవకాశం ఇచ్చారని అన్నారు. స్పీకర్ గా ఓసీ కు అవకాశం ఇచ్చారని ప్రస్తుతం దక్షిణాది నుండి ఉపరాష్ట్రపతి గా దళితులకు అవకాశం ఇవ్వాలని అన్నారు. దక్షిణాదిలో బిజెపి నిలబడాలంటే దక్షిణాది రాష్ట్రాలకు చెందిన వారికి ఉపరాష్ట్రపతి ఇవ్వాలని అన్నారు. ఇప్పటికే డీలిమిటేషన్ పేరుతో ద్రోహం చేస్తున్నారని అన్నారు. కీలకమైన పదవులన్నీ ఉత్తరాది రాష్ట్రాల వారికే ఉన్నాయని, దక్షిణాది రాష్ట్రాలకు మొండి చేయి చూపించారని మండిపడ్డారు. ఇప్పటికైనా దక్షిణాది రాష్ట్రాలకు చెందిన దళితులకు ఉపరాష్ట్రపతి పదవి ఇవ్వాలని దక్షిణాది జాయింట్ యాక్షన్ కమిటీ నుండి డిమాండ్ చేస్తున్నామన్నారు.

## మృతుడి కుటుంబానికి అండగా ఉంటాం

### ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి .. చికిత్స పొందుతున్నవారికి పరామర్శ



**దశ, ఎల్బీనగర్ :** ఫుడ్ పాయిజన్ ఘటనలో మృతి చెందిన శ్రీనివాస్ కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. రెండు రోజుల క్రితం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీలో బోనాల పండుగకు తెచ్చుకున్న మాంసం తిని ఫుడ్ పాయిజన్ అయి ఆస్పత్రి పాలైన కుటుంబసభ్యులను బుధవారం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పరామర్శించారు. చింతలకుంటలోని హిమాలయ దవాఖానలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... ఫుడ్ పాయిజన్ ఘటనలో శ్రీనివాస్ మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. ప్రస్తుతం ఏడుగురి ఆరోగ్యం నిలకడగా ఉందని, మరో ఇద్దరి పరిస్థితి రెండు, మూడు రోజుల్లో మెరుగుపడుతుందని తెలిపారు. అందరూ త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. డీఎంహెచ్ వోతో ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. మృతుడు శ్రీనివాస్ ఆర్టీసీ కండక్టర్ గా ఉద్యోగం చేస్తున్నాడు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమార్తె పాలిటెక్నిక్, రెండో కుమార్తె పదో తరగతి చదువుతుంది.

## రేషన్ కార్డు నిరుపేదలకు ప్రభుత్వ వరం



**దశ, చిట్యాల:** ఉరుమడ్ల గ్రామంలో నూతనంగా కొత్త రేషన్ కార్డులు,రేషన్ కార్డులలో మార్పులు చేర్పులకు ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా నాయకులు ,చిట్యాల మార్కెట్ డైరెక్టర్ కో నేటి యాదగిరి,పల్లపు బుద్ధుడు కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్దిదారులకు రేషన్ కార్డులు పంపిణి చేశారు. కోనేటి యాదగిరి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఈ రోజు సన్నబియ్యం పధరం ద్వారా తెలంగాణలో ప్రతి ఇంటికి సన్నబియ్యం సరఫరా అవుతుందని చెప్పారు. రేషన్ కార్డులో కొత్తగా కుటుంబసభ్యుల పేరు నమోదు చేసుకోవాలన్న ప్రక్రియ గతంలో లేదని ఈ ప్రభుత్వం వచ్చాక కొత్త వారిని కార్డులు నమోదు చేయడానికి నిరంతర ప్రక్రియగా ప్రభుత్వం అందూలులోకి తీసుకొచ్చిందన్నారు. ప్రతి పేద వారు కడుపు నిండా సన్న బియ్యం తిన్నాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రేషన్ కార్డు చేపట్టిందన్నారు. పల్లపు బుద్ధుడు మాట్లాడుతూ అర్హులైన ప్రతి వ్యక్తి కి రేషన్ కార్డులు ఇవ్వాలన్నదె ప్రభుత్వం ఉద్దేశం.ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులలో భాగంగా అర్హులైన లబ్ధిదారులు ఇంకా ఎవరైనా కొత్తగా ఆపై చేసుకోవాలన్నా, కొత్తగా పెళ్లి అయిన వారు, నమోదు చేసుకోవాలన్న పిల్లల పేర్లు నమోదు. చెసుకోవాలన్నా, ఇంకా ఎవరైనా ఎప్పుడైనా చేసుకోవచ్చని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ పొలాగోని స్వామి, గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు చెరుకు సైదులు,సోషల్ మీడియా ఇం చార్జ్ పట్ల జనార్దన్,జన్నపాల శ్రీను, మర్రి మర్రి రమేష్, పాకాల దినేష్,మేడబోయిన శ్రీను, ఉయ్యాల నరేష్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అందరూ అప్రమత్తంగా ఉండాలి: ప్రణవ్



దశ , హుజురాబాద్: రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ అప్రమత్తమయ్యారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు వ్యవసాయ పనులకు వెళ్లేటప్పుడు అదనపు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ స్తంభాలు, ఇతర మౌలిక సదుపాయాలను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలని కోరారు. ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు.

# హెచ్ సీఏలో ఏం జరుగుతోంది?

**మొదటి పేజీ తరువాయి**

క్రికెట్ అభివృద్ధి చేయకపోగా సమ్మర్ క్యాంపులు, టోర్నమెంట్ల పేరిట ప్రతి ఏటా కోట్లాది రూపాయల అవినీతికి హెచ్‌సీఏ పాల్పడుతున్నదని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆరోపిస్తున్నది.

వాస్తవానికి హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కేవలం హైదరాబాద్ జిల్లాకే పరిమితం కావాలి. కానీ తెలంగాణలోని అన్ని జిల్లాల క్లబ్‌లు హెచ్‌సీఏ ఆధ్వర్యంలోనే కొనసాగుతున్నాయి. అయితే హెచ్‌సీఏ పరిధిలో మొత్తం 216 క్లబ్‌లు ఉన్నాయి. వాటిలో కేవలం 8 మాత్రమే జిల్లాల క్లబ్‌లు పనిచేస్తున్నాయి.ఈ గణాంకాల ద్వారా తెలంగాణ రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధిపై హెచ్‌సీఏ నిర్లక్ష్యం, అన్ని జిల్లాల క్లబ్బులపై ఆధిపత్య ధోరణి స్పష్టమవుతున్నది. దీనికి తోడు మొత్తం 216 క్లబ్బుల్లో 57 క్లబ్బులు సస్పెండ్ అయ్యాయి. సస్పెండ్ అయిన క్లబ్బులను కొనసాగించడం, ఫేక్ క్లబ్‌ల నిర్వహణలో హెచ్‌సీఏ మాజీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు కీలకంగా వ్యవహరించారని ఆరోపణలున్నాయి.

జిల్లాలకుt ఉన్న క్లబ్బుల నిర్వహణలోనూ అవినీతి, అక్రమాలకు హెచ్‌సీఏ తెర లేపింది. పేరుకే జిల్లాల క్లబ్బులు, వాటిలో ఉండే సభ్యులందరూ హైదరాబాద్‌కు చెందిన వారే కావడం గమనార్హం. జిల్లా క్లబ్బుల్లో స్థానిwwకులకు చోటు లేకుండా హెచ్‌సీఏకు సంబంధించిన వ్యక్తులు కొనసాగుతున్నారని టీసీఏ ఆరోపిస్తుంది. దీంతో జిల్లాల క్లబ్బులకు కేటాయించిన నిధులు దుర్వినియోగం కావడానికి మరింత అవకాశం ఉంది. సభ్యులకే కాదు జిల్లా క్లబ్‌లోని ఆటగాళ్లు కూడా హైదరాబాద్‌కు చెందిన వారే ఉంటున్నారనే ఆరోపణ అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తోంది. హెచ్‌సీఏ పరిధిలోని ఆటగాళ్లనే జిల్లా క్రికెట్ క్లబ్ తరపున బరిలో దింపుతున్నారు. ఈక్రమంలో జిల్లా క్లబ్‌లో ఆడేందుకు క్రీడాకారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని టీసీఏ ప్రధానంగా ఆరోపిస్తోంది.దీంతో గ్రామీణ స్థాయి క్రీడాకారులకు అవకాశాలు లేకపోవడమే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా క్రికెట్ అభివృద్ధి కుంటుపడుతోంది. ఇప్పటికైనా హెచ్‌సీఏ ఆధిపత్యాన్ని తగ్గించడంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని క్లబ్‌లను ఏర్పాటు చేసి ఆసక్తి గల అభ్యర్థులకు సరైన శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తులు వెల్లువెత్తుతున్నాయి.

# 42 శాతం రిజర్వేషన్లతో...

**మొదటి పేజీ తరువాయి**

అన్ని పక్షాలు మద్దతు పలికాయి. తెలంగాణలో 4 ఫిబ్రవరి 2024 రోజున ప్రారంభించి 4 ఫిబ్రవరి 2025 నాటికి సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్యా, రాజకీయ, కుల సర్వేను పూర్తి చేశాం. అందుకే ఫిబ్రవరి 4 ను సామాజిక న్యాయ దినోత్సవంగా (సోషల్ జస్టిస్ డే) జరుపుతున్నాం. ఈ సర్వేలో తెలంగాణలో 3.55 కోట్ల మంది వివరాలు వెల్లడించారు.

2018 లో పంచాయతీ రాజ్ చట్టంలో రిజర్వేషన్లు 50 శాతం మించడానికి వీలులేదని పరిమితి విధించారు. ఆ పరిమితిని ఎత్తివేసి ఆ చట్టంలో సవరణలు చేస్తూ ఆర్డినెన్స్ జారీ చేశాం. దానిపై గవర్నర్ కార్యాలయం కోరిన వివరాలను అందించింది. ఆర్డినెన్స్‌కు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు సంబంధం లేదు. అనేక అంశాలను పరిగణలోకి తీసుకున్న తర్వాత వచ్చిన సర్వే ఫలితాల ఆధారంగా 42 శాతం బీసీల రిజర్వేషన్లను అడుగుతున్నాం. ఇది ఎవరో ఒక వ్యక్తి కోసం కాదు. మొత్తం జాతి కోసం అడుగుతున్నాం. వందేళ్ల తర్వాత కుల గణన జరిగింది. రిజర్వేషన్లను సాధించుకోవడానికి మేమంతా సిద్ధమై వచ్చాం. మేం దీనిపై పోరాటం చేస్తాం.." అని వివరించారు.

ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ , హర్కర వేణుగోపాల రావు ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్ , డాక్టర్ మల్లు రవి , పోరిక బలరాం నాయక్ , సురేశ్ షెట్కార్, చామల కిరణ్ కుమార్‌రెడ్డి , రామసహాయం రఘురామిరెడ్డి , కుందూరు రఘువీర్ రెడ్డి, గడ్డం వంశీ కృష్ణ , డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు.